RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 05.04.2026 సంపుటి:03 సంచిక:120 పేజీలు:08 వెల : 05
Karimnagar Sunday 05.04.2026 Volume : 03 Issue : 120 Pages : 08 Cost : 05

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190
9618616110




# మానసాని కృష్ణా రెడ్డి

## వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

**Manasani Krishna Reddy**




## చెన్నూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**జనోదయ చెన్నూర్ ఆర్ సి ఏప్రిల్ 04 :** ఇప్పటికే శ్రీహిందు అనే విద్యార్థి మరణించి పది రోజులు కూడా గడవకముందే, ఎనిమిదో తరగతి చదువుతున్న గోట్టాల శరణ్య అనే విద్యార్థిని హాస్టల్‌లో డెటాల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది. వరుస ఘటనల నేపథ్యంలో గురుకుల పాఠశాలల్లో భద్రత, పర్యవేక్షణపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## పోలీసులకే షాక్ ఇచ్చిన 'మందుబాబుల' వాట్సాప్ గ్రూప్ శతకోటి దరిద్రాలకు అనంత-కోటి ఉపాయాలు




**జనోదయ, మంథని ఏప్రిల్ 04:** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుండి తప్పించుకోవడానికి మందుబాబులు వేసిన మాస్టర్ ప్లాన్ రివర్స్ అయింది. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు వెయ్యి మందితో ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకున్న మందుబాబులు, పోలీసులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారో ఎప్పటికప్పుడు ఫోటోలతో సహా అప్డేట్స్ పంచుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ చాకచక్యంగా అదే గ్రూపులో జాయిన్ అయ్యారు. "మా నుంచి తప్పించుకోవచ్చేమో కానీ, ప్రమాదాల నుండి తప్పించుకోలేరు" అంటూ ఒక అవగాహన వీడియోను పోస్ట్ చేయడంతో మందుబాబులు ఖంగుతిన్నారు. పోలీసుల ఎంట్రీతో భయపడిన సభ్యులు గ్రూప్ నుండి ఎగ్జిట్ అవ్వడమే కాకుండా, ఏకంగా గ్రూపునే డిలీట్ చేశారు.

# 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో "అడుప మహేష్"


-కష్టకాలంలో కాంగ్రెస్ జెండా మోసినోళ్ళను గుర్తించండి

-గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసులపాలై బైండోవర్లు అయ్యాం

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయుబ్

-తమ కష్టాలను గుర్తించాలని సీనియర్ కాంగ్రెస్ నేతల ఆవేదన

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ) :** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల గ్రామం బాలాజీ నగర్ లోని పోచమ్మ గుడి వద్ద 14వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశానుసారంగా ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి హాజరై సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పనిచేసే వారికి తగిన ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఎఐసిసి ఇంచార్జ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ మరి కొంతమంది సీనియర్లు మాట్లాడుతూ.. డివిజన్లో ఎన్నడూ లేని విధంగా 33 దరఖాస్తులు రావడం విడ్డూరంగా ఉందన్నారు. దరఖాస్తు చేసిన వారిలో దాదాపు 20 మంది బిఆర్ఎస్ నేతలే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళు ఎవరు అనేది వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయూబ్ కష్టపడ్డ వాళ్లకు డివిజన్ ప్రెసిడెంట్ కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వేడుకున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక కేసుల పాలయ్యామని బైండోవర్ అయ్యామని అన్నారు. ఆసియా ఖండంలో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ మన పరిధిలో ఉన్నా కూడా లోకల్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఒక్క పదవి కూడా రాకుండా పోతుందని వాపోయారు. బిఆర్ఎస్ నేతలతో 33 దరఖాస్తులు పెట్టడం విడ్డూరంగా ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్న వ్యక్తులకు డివిజన్ ప్రెసిడెంట్ కేటాయించాలని అలాగే పూర్తి కమిటీలో సీనియర్ కార్యకర్తలను గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేశారు.



# సిపిఐ పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి "చేయూతనివ్వండి -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి



**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్లో సామూహిక నిధి సేకరణ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం సమాజంలో దోపిడీ, పీడనలేని వ్యవస్థ అయినా సోషలిజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలను నిర్మిస్తున్నది. అనుబంధ సంఘాల ద్వారా వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నడుపుతున్నది. నేడు సమాజంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాల్లో పాల్గొనాలని ఆకాంక్ష అనేకమందిలో ఉన్నప్పటికిని తమ వృత్తిరీత్యా వ్యక్తిగత పనుల అవసరాల రిత్యా సమయాన్ని కేటాయించచలేకపోవచ్చు కానీ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నటువంటి మహత్తరమైన రాజకీయ పోరాటంలో ఆర్థికంగా సహకరించి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏప్రిల్ 1 నుండి 10వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం ప్రజల వద్దకు సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు వస్తున్న సందర్భంగా అన్ని రకాలుగా చేయూతను అందించి పటిష్టమైన పార్టీ నిర్మాణం కోసం ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వెలకట్టలేని త్యాగాలతో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలను దాటుకుంటూ ప్రజల కేంద్రంగా ఉద్యమాన్ని నిర్వహించింది. దేశ స్వాతంత్ర పోరాటం నుంచి మొదలుకొని మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజా రాశులను ఏకం చేసి పాలకవర్గాల మెడలు వంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి, జిల్లా సమితి సభ్యులు తాళ్లపల్లి రాహేలా, పరకీరాల రమేష్, మహేష్, యండి యాకుబ్, సంద్ర కుమార్, స్వేత, దాసు, లక్ష్మి, రాఖేష్, జన్ను హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న "యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం"

–వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించాలని ప్రపంచ శాంతిని కాపాడుకోవాలని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవన్ ఎంసిపిఐయు వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ, సిపిఎం, ఎంసిపియు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ట్రేడ్ యూనియన్, రైతు సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి, యువజన సమాఖ్య, ఐక్య ప్రజానాట్యమండలి, బీసీ సామాజిక న్యాయవేదిక సంఘం, జిల్లా నాయకులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పశ్చిమాసియా దేశాలలో నెల రోజుల క్రితం ప్రారంభమైన యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదని అన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులు రోజురోజుకీ తీవ్రతరం అవుతున్నాయని అన్నారు. పశ్చిమాసియా యుద్ధంలో అమాయక ప్రజలు చవిచూస్తున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు అని అన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న దాడులు వాటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ చేపట్టిన ప్రతిఘటన దాడులలో పాఠశాలలు ఆస్పత్రులు విమానాశ్రయాలు జనావాస ప్రాంతాలలో లక్ష్యంగా పెట్టుకొని యుద్ధం చేస్తుందని అన్నారు. దీనివలన వేలాది మంది ప్రజలు చనిపోవడం క్షతగాత్రులై జీవచ్ఛాలుగా మారడమే జరుగుతుందని అన్నారు. కాబట్టి ఈ యొక్క యుద్ధ ప్రభావలన భారతదేశంలో పడి ప్రజలు గ్యాస్ కొరతతో పెట్రోలియం నిత్యవసర ధరలు పెరిగి అనేక ఇబ్బందులు దీనివలన భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని అన్నారు. కావున ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10:30 కు వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు రాజకీయ పార్టీలు వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొని వేలాదిమంది ప్రజానీకంతో ర్యాలీ నిర్వహించాలని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాష్మియా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, ఎంసిపియూ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐఎఫ్ టివి జిల్లా కార్యదర్శి దయాకర్, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, బీసీ సామాజిక న్యాయవేదిక అధ్యక్షులు కెడల ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు రాజన్న, ఐక్య ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రాజ్, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి చుంచు జగదీశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు ఐతం నగేష్, ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు "పుస్తకములు పంపిణీ"



**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ) :** నర్సంపేట పట్టణం లోని ప్రభుత్వ మోడల్ ప్రాథమిక పాఠశాల (బొందబడి)లో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ పెద్ద కుమార్తె కీ.శే. గిరగాని వాసవి 46వ పుట్టినరోజు (జన్మదినోత్సవం) సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ఎక్కాల (టేబుల్స్)&జీకే పుస్తకములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సదాశివుడు సమక్షంలో లో ఉచితంగా పంపిణీ చేశారు.

**ఈ సందర్బంగా స్వచ్ఛంధ సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ..**

మా అమ్మాయి జ్ఞాపకార్థం పేద పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా తన వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది ఏం. శ్రీకళ, ఎస్. మురళి, హసీనా, సరిత, శ్రీదేవి మరియు పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

# ఎంజీఎం లో రోగులకు వేగవంతమైన వైద్య "సేవలందించాలి"

## –ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** ఎంజీఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్ పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్శనలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, ఆర్ఎంఓ లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టని నూతన పెన్షన్ల మంజూరు

## కొత్త పెన్షన్ల కోసం అర్హుల ఎదురుచూపులు మేం చచ్చాక ఇస్తారా? వృద్ధుల ఆవేదన!



**జనోదయ, మంథని ఏప్రిల్ 04:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళల పెన్షన్ల మంజూరుకు అతిగతి లేకుండా పోయింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలో ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్నారు. అందులో గ్యాస్, విద్యుత్, ఇళ్లు, పెన్షన్ తదితర సంక్షేమ పథకాలకు 02 జనవరి 2024న దరఖాస్తులు స్వీకరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 57 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ప్రకటించడంతో 2022 లో వేలాదిమంది దరఖాస్తులు చేసుకున్నారు. వారి వయస్సు ఇప్పుడు 60 దాటింది. అయినా వృద్ధాప్య పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో మేం ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయోనని అయోమయానికి గురవుతున్నారు. కార్యాలయాల చుట్టూ పెన్షన్ల కోసం తిరిగిన వృద్ధులు విసిగి వేసారి ఇక "మేం చచ్చాక ఇస్తారా" అని దుమ్మెత్తి పోస్తున్నారు. వయసు మీద పడి కాళ్లు చేతులు ఆడని వయసులో పెన్షన్ ఆసరాగా నిలుస్తుందని ఆశపడ్డ వృద్ధులకు నిరాశే ఎదురవుతున్నది. కన్నవారి ఆదరణ లేక ప్రభుత్వం కనికరించక ఈ కట్టె ఇలాగే కాలిపోతుందా అని మొరపెట్టుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఇంటిలాగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జానోదయ, గోదావరిఖని, ఏప్రిల్ 04: ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న మాదిరిగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను అభ్యర్థించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11 వ డివిజన్ సంజయ్ నగర్ , జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కారెంగుల రమ్య , నాయకులు దాసరి విజయ్ తదితరులతో కలసి ఆయన పర్యటించారు . ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరించి చెత్త బయట వేయకపోతే కాలువలన్నీ సాఫీగా ప్రవహించి పూడిక తొలగించడానికి డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం ఉండదని అన్నారు. కాలువల్లో పూడిక తొలగిస్తుంటే పాడైపోయిన కూలర్లు , పరుపులు వంటి భారీ వస్తువులు కూడా బయట పడడం విచారకరమని అన్నారు. కాలువ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఈ తరహా వస్తువులు వేసిన వారికి జరిమానా విధించక తప్పదని అన్నారు. గతంలో మాదిరిగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక భారం పడకుండా మునిసిపల్ వాహనాలు , సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటూ శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా రోడ్ల ప్రక్కన అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లు తొలగించారు. పిచ్చి చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కన కాలువలో చైన్ జి సి బి సహాయంతో పూడిక మొత్తం తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. సంజయ్ నగర్ లో అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంజయ్ నగర్ లోని ప్రభుత్వ పాటశాల కూడా సందర్శించారు. తమ ఇళ్లపైన ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నాయని పలువురు దృష్టికి తీసుకురాగా చర్య తీసుకోవాలని ట్రాన్స్ కొ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ సేవలు సరిగా అందుతున్నాయా అని ఆరా తీశారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ కూడా నిర్మిస్తామని అన్నారు. ప్రతి చివరి ఇంటి వరకు మంచి నీళ్లందిస్తామని అన్నారు. కాగా 11 వ డివిజన్ ప్రజలు ఆయనకి సాదరంగా స్వాగతం పలకడంతో పాటు అభిమానంగా ఆయన అభిరుచి మేరకు నోటు పుస్తకాలు అందజేశారు . వృద్దురాలు దాసరి కొమురమ్మ కూడా తన వంతుగా నోట్ పుస్తకం ఇవ్వడంతో మేయర్ ఆమె అభిమానానికి మురిసిపోయారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా కార్పొరేటర్లు వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు , డేవిడ్ రాజు నాయకులు గడ్డం శ్రీనివాస్ , చుక్కల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి . ఇ.ఇ . అఫ్తాబ్ , ఎ . ఇ అన్వేష్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపిఎస్




**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100, ఎస్.బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# ఏప్రిల్ 8న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు

**జనోదయ, పెద్దపల్లి (మంథని) , ఏప్రిల్ -04:** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి జిల్లాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీలో ఉపాధి కల్పించుటకు ఏప్రిల్ 8న బుధవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీలో 15 మార్కెటింగ్ పోస్టులు వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్నాయని జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని , విద్యార్హత ఏదైనా డిగ్రీ, వయస్సు 25 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల లోపు ఉండాలని, ఆసక్తి గలవారు ఏప్రిల్ 08 బుధవారం ఉదయం 11 గంటలకు విద్యార్హత పత్రాలు, పని అనుభవం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో పెద్దకాల్వల లోని నూతన కలెక్టర్ భవన సముదాయం మొదటి అంతస్థులో గది నెంబర్ 233లో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఘనంగా ఆరూరి రమేష్ "జన్మదిన వేడుకలు"

## భారీ కేక్ కట్ చేసి, పండ్లు, మజ్జిగ పంపిణీ చేసిన 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 04 (జనోదయ):** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలను శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆరూరి రమేష్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో గ్రేటర్ వరంగల్ లో విలీనమైన గ్రామాలను ముఖ్యంగా 14వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరి రాజశేఖర్, ముదుసు నరసింహ, గండ్రాతి భాస్కర్, పస్తం యాదగిరి, పత్రి రాజా పోషాలు, పత్రి సుభాష్, జంగం రాజు, కొత్తపెళ్లి యాదగిరి, బొల్లె సాంబయ్య, ఎండి సలీం, అఫ్జల్, గండ్రాతి నవీన్, పెకటనోజు వీరాచారి, కేతిరి సమ్మక్క, పస్తం నర్సింగం, పున్నం ప్రభాకర్, రవి ప్రసాద్, కొత్తపెల్లి సునీల్, పస్తం రాజేష్, రంగరాజు విజయ, రమేష్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డ్రైనేజీలలో పూడిక తొలగింపు చేపట్టాలి

## మేయర్ గుండు సుధారాణి

**జనోదయ, వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 4:** వరంగల్ నగర వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో గల డ్రైన్ లలో పూడిక తొలగింపు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రఘునాథ కాలనీ ప్రాంతంలో కొనసాగుతున్న పూడిక తీత తొలగింపు ప్రక్రియను మేయర్ ప్రత్యక్షం గా పరిశీలన చేసి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.


ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా శానిటేషన్ సంబంధిత డ్రైన్ లలో డిసిల్టేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని, ప్రజలు డ్రైన్ లలో ప్లాస్టిక్ బాటిల్ లు, చెత్త చెదారంను వేయకుండా సహకరించి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు మేయర్ సూచించారు.కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, సందీప్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్‌పర్సన్ ను సన్మానించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**జనోదయ చెన్నూర్ ఆర్‌సి ఏప్రిల్ 04:**

ఉత్తర భారతదేశంలో మరోసారి భూకంపం కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికం గా చేసిన సంఘటన లో ఉత్కంట భరితంగా జరిగిన క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా ఈరోజు Dr. బాల్క సుమన్ నాయకత్వం లో. Dr. సంధ్యారాణి Dr. రాజా రమేష్ గారు మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో సత్కారం చేసిన BRS పార్టీ కోటపల్లి మండల్ సోషల్ మీడియా కన్వినర్ ఆసంపెల్లి సంపత్ కుమార్*, సోషల్ మీడియా కన్వీనర్ గుగులోత్ బాపు నాయక్,ఊరడి రాజ్ కుమార్ యాదవ్,ఆకుదారి చందు, నాయకులు గారే రాజు ,దుర్గం తిరుపతి, జంజర్ల రాజు లాపాక సంతోష్ తదితరులు పాల్గొని సన్మానం చేయడం జరిగింది.



# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## వైద్యులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదు - కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, ఎంజీఎం, ఏప్రిల్ 4:** రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం జిల్లాలోని ఎంజీఎం ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్ పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.సందర్భనలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, ఆర్ ఎం ఓ లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

